

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి-పొదలకూరు: భారతదేశంలోనే పెన్నడను ఇళ్లకు అందజేస్తున్న ఏకైక వ్యక్తి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని మొగళ్లూరు గ్రామంలో గురువారం ఆయన వివిధ అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు జరిపారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన చంద్ర బాబుపై తీవ్ర విమర్శలు చేశారు. పొదలకూరు జెడ్పిటిసి తెనాలి నిర్మలమ్మ, మొగళ్లూరు సర్పంచ్ ఆకుల లక్ష్మి, మండల వైసిపి నేతలు శ్రీనివాసులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

'ఆనం' అలక తీరేనా..!

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

సీనియర్ రాజకీయ నేత, వెంకటగిరి ఎంఎల్ఎ ఆనం రామనారాయణరెడ్డి అలక, అసంతృప్తి, నేటితోనైనా తీరుతుందా లేదా అనే అనుమానం ఆపార్టీ నేతల్లో నెలకొంది. వైసిపికి రాజీనామా చేసిన తరువాత టిడిపికి దగ్గరైన ఆనం రామనారాయణరెడ్డి టికెట్ విషయంలో స్పష్టత రాకపోవడంతో మూడు నెలల నుంచి అజ్ఞాతంలో ఉన్నారు. టిడిపికి, నియోజకవర్గానికి దూరంగా ఉంటున్నారు. ఆత్మకూరు నుంచి పోటీ చేయాలని పార్టీ ఆదేశిస్తుండగా, తాను వెంకటగిరి నుంచి బరిలో ఉంటానని పట్టుబడుతున్నట్లు తెలుస్తోంది. పార్టీలో కీలకనేత, సీటు విషయంలో పెండింగ్ పెట్టడంతో ఆపార్టీలో కొంత ఉత్కంఠ నెలకొంది. నేడు టిడిపి అధినేత చంద్రబాబునాయుడు వెంకటగిరిలో రా కదలిరా కార్యక్రమంలో పాల్గొననున్నారు. ఇందులో ఆనం పాల్గొంటారా, అధినేత ఏం మాటాడుతారు అని పార్టీనేతలు ఆసక్తిగా గమనిస్తున్నారు..

ఉమ్మడి నెల్లూరు జిల్లా వెంకటగిరి ఎంఎల్ఎ, మాజీ మంత్రి, సీనియర్ రాజకీయ నేత ఆనం రామనారాయణరెడ్డి వ్యవహార్దశైలీ టిడిపిలో ఆందోళన కలిగిస్తుంది. ఆయన నిర్ణయంపై తిరుపతి, నెల్లూరుజిల్లాలో కొందరి అభ్యర్థుల భవిష్యత్తు ఆధారపడింది. ఆనం రామనారాయణరెడ్డికి వయస్సు రీత్యా ఇవే చివరి ఎన్నికలు అవుతాయని భావిస్తున్నారు. వైసిపిలో ఇమడలేని ఆయన కొద్ది నెలల క్రితం ఆపార్టీని వీడారు. జిల్లాలోని వెంకటగిరి, నెల్లూరు రూరల్, ఉదయగిరి ఎంఎల్ఎలు ఒకేసారి ఆపార్టీకి షాక్ ఇచ్చారు. ఇదే సమయంలో టిడిపిలోకి వెళుతున్నట్లు ప్రకటించి రాష్ట్రవ్యాపితంగా రాజకీయ ప్రకంపనలు సృష్టించారు. కడప నుంచి లోకేష్ యువగళం పాదయాత్ర జిల్లాలో ప్రవేశించినప్పటి నుంచి ఆనం రామనారాయణరెడ్డి అంతా తానై వ్యవహరించారు. నెల్లూరు రూరల్ నుంచి మళ్లీ కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, తన పాత నియోజకవర్గం ఆత్మకూరు నుంచి ఆనం రామనారాయణరెడ్డి ఉంటారని పార్టీ అధినేత చెప్పినట్లు సమాచారం. ఉదయగిరి ఎంఎల్ఎ చంద్రశేఖర్‌రెడ్డి మాత్రం ఎలాంటి హామీ ఇవ్వలేదు. ఆత్మకూరు నియోకవర్గం ఓటర్ల జాబితా చేర్పులు, మార్పులు విషయంలో పార్టీ ఇన్‌ఛార్జ్‌లు బాధ్యతలు తీసుకున్నారు. మూడు నెలల క్రితం జిల్లా నేతలు ఆయనకు ఓటర్ల జాబితా అందజేసినా వాటిని పక్కన పడేసినట్లు తెలిసింది. తాను తన సిట్టింగ్ స్థానం వెంకటగిరి నుంచి పోటీచేస్తానని చెబుతున్నట్లు సమాచారం. దీనికి పార్టీ అధినేత నుంచి ఎలాంటి హామీ రాలేదు. మూడు నెలల నుంచి పార్టీ కార్యాలయానికి, నేతలకు ఆయన దూరంగా ఉన్నారు. తాను చంద్రబాబునాయుడుతోనే తేల్చుకుంటానని చెబుతున్నట్లు సమాచారం. ఏ క్షణమైనా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉండడంతో అధినేత అభ్యర్థుల సర్దుబాటు చేస్తున్నట్లు సమా చారం. జనసేనతో పొత్తు, పార్టీలోకి వచ్చే కొత్త వ్యక్తుల ఇలా తనమునకలైన పార్టీ ఆనం తీరు ఆందోళన కలిగిస్తుంది..

నేడు వెంకటగిరికు చంద్రబాబు - మూడు నెలలు ఉత్కంఠ

ఆనం రామనారాయణరెడ్డి, ఎంఎల్ఎ

నేడు బాబు వెంకటగిరి రాక

రా కదలిరా కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని వెంకటగిరి నియోజ కవర్గంలో టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు వెంకటగిరిలో పర్యటిం చనున్నారు. ఇందుకోసం భారీ జన సమీకరణ చేస్తున్నారు. స్థానిక ఎంఎల్ఎగా ఆనం రామనారాయణరెడ్డికి ఆహ్వానం పంపినట్లు తెలిసింది. ఈ సభ ఏర్పాట్లలో మాజీ ఎంఎల్ఎ కురుగుండ్ల రామకృష్ణ క్రియాశీలకంగా వ్యవహ రిస్తున్నారు. ఈ సభకు ఆనం వస్తారా ? అధినేతను కలుస్తారా ? ఏవైనా రాజకీయ పరిణా మాలుంటాయా ? అనే చర్చ పార్టీలో సాగుతోంది. చంద్రబాబునాయుడు బహిరంగ సభలో మాట్లాడడం తప్ప టికెట్స్ విషయం గురించి ఏం మాట్లాడే పరిస్థితి లేదని తెలుస్తోంది. ఆనం అలక మాని, నేడు జరిగే సభకు వస్తారా ఏం జరుగుతుందోనని అందరూ ఆసక్తి ఎదురుచూస్తున్నారు.

రమేష్‌ను సన్మానిస్తున్న అధికారులు

రమేష్ సేవలు అభినందనీయం

నెల్లూరు : డివిజనల్ పౌర సంబంధాల అధికారి రమేష్ అందించిన సేవలు అభినందనీయమని జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె సదారావు కొనియాడారు. డిపిఆర్ఒకు పదోన్నతి పొంది ఒంగోలుకు బదిలీ అయిన ఎ రమేష్ కు బుధ వారం నగరంలోని డిపిఆర్ఒ కార్యాలయంలో వీడ్కోలు తెలి పారు. ఆ శాఖ డిప్యూటీ డైరెక్టర్ సదారావు రమేష్ సేవలను కొనియాడారు. డి పి ఆర్ ఓ రమేష్ ను డిడి సదారావు, సిబ్బంది శాలువాతో సత్కరించి జ్ఞాపికను అం దిం చారు. ఎ ఇ ఐ ఇ కిషోర్, ఎపిఆర్ఒ రవీంద్ర బాబు, సీనియర్ సహాయకులు ఖాదర్ మస్తాన్, సువర్ణ, ఎవీఎస్ ఫరీద్ మస్తాన్, పి ఆర్వో వినోద్ కుమార్, పబ్లిసిటీ అసిస్టెంట్ శివరాం ప్రసాద్, ఫోటో గ్రాఫర్ గురు ప్రసాద్, వీడియో గ్రాఫర్లు సాయి నాథ్, కాలేషా, అరుణ్, భవాని, శోభన్ బాబు, చంద్ర మోహన్ ఉన్నారు.

పారిశుధ్య పనులు పరిశీలన

నెల్లూరు సిటీ : పారిశుధ్య పనులు ప్రణాళిక బద్ధంగా చేపట్టి, దోమలను నివారించేందుకు చర్యలతో పాటు వీధి దీపాలు అమర్చి ప్రజలకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా తగు చర్యలు చేపట్టాలని మేయర్ స్రవంతి జయవర్ధన్ పేర్కొన్నారు. నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని 29వ డివిజన్ గాంధీనగర్ ప్రాంతంలో పారిశుధ్య నిర్వహణ సమస్యలను తెలుసుకునేందుకు స్థానిక నాయకులతో కలిసి గురువారం ఆమె పరిశీలించారు. ఆమె వెంట డివిజన్ కార్పొరేటర్ సత్తార్, వైసిపి ఇన్‌ఛార్జి సాయి రెడ్డి, సూరి బాబు, అమర్, అహ్మద్, రఫీ,నిస్సార్,అంజాద్, ఇస్మాయిల్ ఖాద్రీ, అమీర్ జాన్,ముజీబ్,హాదీఫ్ ఉన్నారు.

పేదల సొంతింటి కల సాకారం : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు : నవరత్నాలు పేదలందరికి ఇళ్ల పథకంలో భాగంగా నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని కలెక్టర్ ఎం హరినారాయణన్ పేర్కొన్నారు. గురువారం ఉదయం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి జగనన్న ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి రూ.35వేలు అదనపు రుణం పొందిన పొదుపు మహిళలకు వారు చెల్లించిన పావలా వడ్డీ మొత్తాన్ని తిరిగి వారి ఖాతాలకు సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బటన్ నొక్కి జమ చేశారు. ఈ కార్యక్రమానికి వర్చువల్‌గా కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణం నుంచి కలెక్టర్ హరినారాయణన్, డిఆర్వో లవన్న, హౌసింగ్ పీడీ నాగరాజు, హౌసింగ్ అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. జిల్లాలో సుమారు 42వేల మంది మహిళలకు రూ.35వేలు రుణాలు అందించామని, వారిలో మొదటివిడతగా 6626 మంది లబ్ధిదారులకు రూ.88.34 లక్షలు వడ్డీని తిరిగి వారి ఖాతాలకు జమ చేసినట్లు చెప్పారు.

19 కేజీల గంజాయి పట్టివేత

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్రంలో ఎన్నికల వాతావరణం ఏర్పడిన నేపథ్యంలో పోలీసులు జిల్లా పరిధిలో ముమ్మర తనిఖీలు చేపడుతున్నారు. బుధవారం రాత్రి అయ్యప్పగుడి ప్రాంతంలో వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో స్కార్పియో కంపెనీకి చెందిన ఏపి 39 ఏఆర్ 0025 నెంబరు కలిగిన తెల్లటి కారు అతి వేగంగా రావడాన్ని పోలీసులు గుర్తించారు. అనుమానం వచ్చి వాహనాన్ని నిలిపి తనిఖీలు చేశారు. 19.5 కేజీల గంజాయి, నలుగురు యువకులు ఉండటాన్ని గుర్తించారు. ఈ మేకు గురువారం స్థానిక ఉమేష్‌చంద్రా కాన్ఫరెన్స్ హాల్‌లో సెబ్ విభాగం ఇన్‌చార్జి, అడిషనల్ ఎస్‌పి అడ్మిన్ సిహెచ్ సౌజన్య విలేకర్ల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు. వైఎస్‌ఆర్ నగర్‌కు చెందిన ఎస్.హేమంత్, పొదలకూరు రోడ్డు, ప్రగతి నగర్ ప్రాంతానికి చెందిన షేక్ రఫీ, కొత్తూరు, శ్రామికనగర్ ప్రాంతానికి చెందిన ఐ.రామరాజు, బుజబుజ నెల్లూరు ప్రాంతానికి చెందిన ఎ.మధన్‌మోహన్‌లు స్కార్పియో కారులో అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్నట్లు గుర్తించా మన్నారు. నిందితులను అదుపులోకి తీసుకోవడంలో ప్రతిభను కనపరిచిన పోలీసు సిబ్బందిని, ఎస్‌ఈబి విభాగం సిబ్బందిని ఆమె అభినందించారు.

వరి పొలాలు పరిశీలన

తోటపల్లిగూడూరు : వరికి సోకే తెగుళ్లు, పురుగుల నివారణలో సోలార్ లైట్ ట్రాప్ అత్యంత ప్రభావంతమైందని ఎపిడి శివన్నారాయణ వెల్లడిం చారు. మండల వ్యవసాయ శాఖ అధికారి వివి శిరీష రాణి ఆధ్వ ర్యంలో వ్యవ సాయ సహాయ సంచాలకులు సి. మా రుతీ దేవి, శైలజ, పరమ శివ తదితరులు గురువారం తోట పల్లిగూడూరు మండలం పోట్ల పూడి గ్రామాల్లో వరి పొలాల ను పరిశీలించారు. వ్యవసాయ శాఖ సంచాలకులు అనూష, రైతులు హరికష్ణ, సుమన్, మల్లి పాల్గొన్నారు.

ఓటరు జాబితాలో తప్పులను సరిదిద్దాలి : టిడిపి

నెల్లూరు సిటీ : ఓటరు జాబితాలో ఇంకా చేర్పులు, మార్పులు, మరణాలు సరి చేయకపోవడంతో పాటు తప్పుల తడకగా ఉందని, సరిచేయాలని మాజీ మంత్రి పొంగూరు నారా యణ, టిడిపి పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి పేర్కొన్నారు. కమిషనర్ లేకపో వడంతో... ఎ.ఈ.ఆర్.ఓ దేవీ కుమారీ, తహసీల్దార్ నిర్మలానంద బాబా లను కలిసి వారు గురువారం ఫిర్యాదు చేశారు. దొంగ ఓట్లను అధికారుల దష్టికి తీసుకెళ్లి వెంటనే వాటిని తొలగిం చాలని...లేని పక్షంలో కోర్టుకు వెళ్తామని తెలిపారు.

20న 'లింబో' ఆడియో రిలీజ్

నెల్లూరు అర్బన్ : పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నెల్లూరు టౌన్ హాలులో జరిగే క్లాసికల్ -వెస్ట్రన్ డ్యాన్స్- సింగింగ్ ఫెస్టివల్, లింబో చిత్రం ఆడియో రిలీజ్ జరుగుతుందని పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీ మోహన్ రాజు తెలిపారు. గురువారం ఆయన నెల్లూరులోని టౌను హాలులో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లా డారు. రచయిత రాజా రెడ్డి, చీదరాల చెన్నయ్య, సినీ నటి రూప, మేకప్ మెన్ సుధాకర్ రెడ్డి, డ్యాన్స్ మాస్టర్ లోకేష్, పవన్, కష్ణ, మల్లి ఉన్నారు.

జనసేన ఇంటింటి ప్రచారం

నెల్లూరు అర్బన్ : నగరంలోని 6,7 డివిజన్ల పరిధిలోని లక్కీ కేఫ్ వద్ద నుంచి గురు వారం జనసేన జిల్లా అధ్యక్షుడు చెన్నారెడ్డి మనుక్రాంత్ రెడ్డి , నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు , జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా, పాల్గొన్నారు. కేఫ్ వద్ద కూర్చుని చాయ్ తాగుతూ అక్కడ స్థాని కులతో మమేకమయ్యారు. జిల్లాలో జరుగు తున్న రాజకీయ పరిణా మాలపై వారు చర్చించారు. స్థానికుల నుంచి సమస్యలు అడిగి తెలు సుకున్నారు. అజయ్ బాబు , కరీం , సిద్ధూ , జగదీష్ రెడ్డి , ప్రవీణ్ , సాయి పాల్గొన్నారు.

క్రీడాకారులు ఎంపిక

కందుకూరు : స్థానిక టిఆర్ఆర్ కాలేజీ గ్రౌండ్ ఆవరణంలో ఎపి తైక్వాండో రాష్ట్ర వైస్ ప్రెసి డెంట్ ఎస్‌కె అబ్దుల్ సలాం పర్యవేక్షణలో గురువారం జరిగిన సబ్ జూని యర్ తైక్వాండో ఎంపికలో సుమారు 80 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఎంపికైన వారు 20 21వ తేదీలలో నంద్యాలలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని నెల్లూరు జిల్లా అధ్యక్షులు వి మనీషా ముఖేష్ తెలిపారు.

ఎంఎల్‌సి చంద్రశేఖర్‌రెడ్డికి పరామర్శ

నెల్లూరు అర్బన్ : ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొంది కోలుకుని ఇంటికి తిరిగివచ్చిన ఎంఎల్‌షి చంద్రశేఖర్ రెడ్డి పలువురు కలిసి పరామర్శించారు. ఆయనున్న పరామర్శించినవారిలో సినీ కొరియోగ్రాఫర్ జానీ బాయి, ఉన్నారు.

కందుకూరు వైసిపి అభ్యర్థి ఎంపిక వాయిదా

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు నియోజకవర్గం వైసిపి అభ్యర్థి ఎంపిక వాయిదా పడింది. కందుకూరు ఎంఎల్ఎ మానుగుంట మహీధర్ రెడ్డిని వైసిపి అధిష్టానం గురువారం తాడేపల్లికి ఆహ్వానించింది. ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి తన నివాసంలో గురువారం సాయంత్రం మహీధర్ రెడ్డిని కలిశారు. సమావేశంలో కందుకూరు నియోజకవర్గ పరిస్థితులపై మహీధర్ రెడ్డితో జగన్మోహనరెడ్డి మాట్లాడారని తెలిసింది. అయితే అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థి ఎంపిక విషయం వారిద్దరి మధ్య చర్చకు రాలేదు. రెండు, మూడు రోజుల తర్వాత మరోసారి శాసన సభ్యుడు మహీధర్ రెడ్డితో సిఎం సమావేశం అవుతారని తెలుస్తోంది. తొలుత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రకాశం జిల్లాలోని కనిగిరి ఎంఎల్ఎ బుర్రా మధుసూదన యాదవ్‌తో మాట్లాడారు. కందుకూరు నియోజకవర్గానికి వెళ్లి పోటీ చేస్తావా అని మధుసూదన్ యాదవ్‌ను జగన్మోహన్ రెడ్డి అడిగారు. కనిగిరి తప్ప మరో నియోజకవర్గంలో పోటీ చేయనని ఆయన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి స్పష్టంగా చెప్పినట్లు తెలిసింది.



ఎంఎల్ఎ ఎం. మహీధర్ రెడ్డి

అంగన్‌వాడీల సమస్యల పరిష్కారంలో

ప్రభుత్వం మొండి వైఖరి

38వ రోజు కొనసాగిన నిరవధిక సమ్మె - షోకాజ్ నోటీసులకు సమాధానం

ప్రజాశక్తి-నెల్లూరు : న్యాయమైన డిమాండ్ల సాధన కోసం గడచిన 38 రోజుల నుంచి సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలపై జగన్ ప్రభుత్వం అనుసరిస్తున్న మొండి వైఖరిని విడనాడాలని సిఐటియు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎం మోహన్ రావు డిమాండ్ చేశారు. గురువారం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న అంగన్‌వాడీలకు ఆయన మద్దతు తెలిపి మాట్లాడారు. 38 రోజుల నుంచి తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తున్న అంగన్ వాడీలపై రాష్ట్ర ప్రభుత్వం దుర్మార్గంగా వ్యవహరి స్తోందన్నారు. అంగన్‌వాడీల ఆవేదనను, బాధలను అర్థం చేసుకోలేని రాష్ట్ర మంత్రులు వీరిపై అవాకులు, చవాకులు పేలుతున్నారన్నారు. త్వరలోనే వీరికి ప్రజాక్షేత్రంలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు. తక్షణమే వారి సమస్యలకు పరిష్కారం చూపా లన్నారు. చేతి వృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య జిల్లా కార్యదర్శి కటికాల వెంకటేశ్వర్లు డి వెంకటేశ్వర్లు అంకయ్య తదితరులు మాట్లాడారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కే.అజయ్ కుమార్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శంకర్ కిషోర్, ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు రాంబాబు, సిఐటియు నాయకులు జి నాగేశ్వర రావు, కొండ ప్రసాద్ గోగుల. శ్రీనివాసులు బత్తల కష్ణయ్య ఉన్నారు.

కోరుతూ సంతకాల సేకరణ

అంగన్‌వాడీల మహిళల సమ్మెకు మద్దతుగా సిఐటియు నగర కమిటీ ఆధ్వర్యంలో నగరంలోని గాంధీ బొమ్మ సెంటర్లో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన సిపిఎం నగర కార్యదర్శి కత్తి శ్రీని వాసులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్ వాడీలు ఆర్త నాదాలు చేస్తుంటే ముఖ్యమంత్రి జగన్ సంక్రాంతి సంబరాలు చేసుకోవడం సిగ్గుచేట న్నారు. తక్షణమే అంగన్వాడీ మహిళల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సిఐటియు నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్ వాడీ ఆడపడుచులు లక్షా పదివేల మంది ఆర్త నాదా లు చేస్తుంటే ముఖ్యమంత్రి జగన్ సంక్రాంతి సంబ రాలు నిర్వహించుకోవడం సిగ్గు పడాల్సిన చర్య అన్నారు .సిఐటియు నగర అధ్యక్షులు ఎ శ్రీనివాసులు, ఐద్వా నగర అధ్యక్ష,కార్యదర్శులు కత్తి పద్మ,సుబ్బమ్మ, డివైఎఫ్ఐ నగర కార్యదర్శి బీపీ నరసింహ, సిఐటియు నగర నాయకులు మూలం ప్రసాద్, చిరంజీవి, అల్లంపాటి శ్రీనివాసులు రెడ్డి, మురళి, సుధాకర్ రెడ్డి, అర్జున్, చింటూ, మహిళా సంఘం నేతలు మల్లీశ్వరి, వెంకటేశ్వరమ్మ ఉన్నారు.

సంతకాల సేకరణ దృశ్యం

నోటీసులకు అంగన్‌వాడీల సమాధానం

గడిచిన 38 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీలపై ప్రభుత్వం బెదరింపు చర్యలకు పాల్ప డుతోంది. అందులో భాగంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికా రులు అంగన్‌వాడీ కేంద్రాల వద్ద నోటీసులు అంటించారు. అంగన్ వాడీలు బెదరకుండా పండుగ రోజుల్లో సైతం నిరవధిక సమ్మె చేస్తున్నారు. దీంతో ప్రభుత్వం తపాలా శాఖ సహాయంతో నోటీసులను రిజిస్టర్ పోస్టు ద్వారా పంపింది. సమాధానాలు ఇవ్వాలని సూచించింది. నోటీసులు తీసుకున్న కార్యకర్తలు, హెల్పర్లు రాష్ట్ర నాయకత్వం సూచించిన విధంగా (ఫార్మెట్‌ను పూర్తి చేసి) సంబంధిత సిడిపిఒ అధికారులకు అందజేశారు.

ఉలవపాడులో..

వెంకటాచలం : అంగన్‌వాడీలకు షోకాజ్ నోటీసులు ఇవ్వడాన్ని నిరసిస్తూ వెంకటాచలంలో అంగన్ వాడీలు భారీ ప్రదర్శన చేపట్టారు. సిడిపిఓ కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా కార్యదర్శి గోగుల శ్రీనివాసులు మాట్లాడుతూ 38 రోజులుగా సమ్మె చేస్తున్న అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరిం చకపోగా మరింత జఠిలం చేసేది లాగా రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఉండటం సరికాదన్నారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ఉపా ధ్యక్షురాలు ఉమా మట్లాడారు. జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షులు ఓడూరు వెంకట కష్ణయ్య, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు ఉమా,స్వర్ణలత, సంపూర్ణ, విజయ, ధనమ్మ ,కామాక్షమ్మ ,పుష్పవేనమ్మ, ఇందిర, మోక్ష లక్ష్మి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎం మోహన్‌రావు

కందుకూరు : అంగన్‌వాడీ ప్రాజెక్టు వద్ద జరుగు తున్న అంగన్‌వాడీల ఆందోళన కొన సాగుతోంది. ప్రభుత్వం అందజేసిన నోటీసులకు గురువారం అంగన్‌వాడీలు జవాబు ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్టు అధ్యక్ష కార్యదర్శులు ఎస్కే రహమతున్నీసా , రాజేశ్వరి అధ్యక్షత వహించారు. సిఐటియు నాయకులు ఎస్ఎ గౌస్ మాట్లా డారు. ప్రభుత్వం పట్టింపులకు పోకుండా అంగన్‌వాడీల సమ స్యలను పరిష్కరిం చాలన్నారు. ప్రాజెక్టు కమిటీ నాయకులు సిఐటియు సరస్వతి మాట్లాడారు. రాధా, శశి , సంపూర్ణ , శశికళ ,జరీనా ,కేశవ కుమారి కందు కూరు ప్రాజెక్టు ఆరు సెక్టార్ల నుండి అధ్యక్ష కార్య దర్శులు అంగన్వాడి ఆయాలు అనురాధ కరీమున్నీ నయోమి పాల్గొన్నారు.

ఉలవపాడు : ఉలవపాడు ఐసిడిఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీల ఆందోళన కొనసాగింది. సిఐటియు జిల్లా కార్యదర్శి జి వెంకటేశ్వర్లు ,జిల్లా నాయకులు జి వి బి కుమార్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల పోరాట పటిమకు దిగిరాక తప్పదని అన్నారు. పంతాలకు పట్టింపులకు పోకుండా వేతనాలు పెంచాలని వారు డిమాండ్ చేశారు. ప్రాజెక్టు లీడర్ సిహెచ్ ఇందిరావతి సిఐటియు మండల అధ్యక్షురాలు ఎస్కే పద్మజ కత్తి బుజ్జమ్మ సెక్టార్ లీడర్లు సిహెచ్ పద్మజ ఎం పద్మ ప్రసన్న గీత మాంచాల లక్ష్మి శ్రీదేవి సుమ, నారాయణమ్మ బాల కోటమ్మ శేషమ్మ హేమలత కుమారి మనీషా కామాక్షి పి రమణ సరిత మౌనిక సిహెచ్ రమాదేవి ప్రభావతి ఉన్నారు.

కందుకూరులో..

పోకూరులో ఎన్‌టిఆర్ విగ్రహావిష్కరణ

వలేటివారిపాలెం : మండలంలోని పోకూరు గ్రామంలో స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమం బుధవారం రాత్రి వేలాదిమంది మధ్య అట్టహాసంగా జరిగింది. ఉమ్మడి ప్రకాశం జిల్లా పరిధిలోని పార్టీ సీనియర్ నేతలు హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించారు. ముం దుగా అభిమాన నేతలకు స్వాగతం పలుకుతూ, పోకూరు బస్టాండ్ నుంచి గ్రామం వరకు భారీ ర్యాలీ జరిగింది. విగ్రహ ఆవిష్కరణ అనంతరం సభ జరిగింది. కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వర రావు, ప్రకాశం జిల్లా పార్టీ అధ్యక్షులు డాక్టర్ నూకసాని బాలాజీ, మాజీ ఎం ఎల్ఎలు దామచర్ల , డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, దివి శివరాం, ఎంఎల్‌షి డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, చీరాల టిడిపి ఇన్‌ఛార్జి ఎం. ఎం. కొం డయ్య, పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి మహాసేన రాజేష్, పార్టీ నాయ కురాలు ఉన్నం నళినిదేవి, ఇంకా పలువురు నాయకులు పాల్గొని మాట్లా డారు. మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, రాచగర్ల సుబ్బారావు, రోశయ్య ఉన్నారు.

బిటిఎ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరులో బిటిఎ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభిపంచారు. ముఖ్య అతిథులుగా కందుకూరు మండల విద్యాశాఖ అధికారి ఎం.వి.వి. ప్రసాద్ రావు,కావలి మండల విద్యాశాఖ అధికారి బండి గోవిందయ్య పాల్గొన్నారు. పూలే అంబేద్కర్ ఆశయాల సాధనలో బిటిఏ పనిచేస్తుందన్నారు. జిల్లా బిటిఏ అధ్యక్షులు మణి సుబ్బు మాట్లడారు. ప్రధాన కార్యదర్శి మాస ప్రసాదు రాష్ట్ర నాయకులు కల్లగుంట మోహన్ రావు, సంఘ మహేంద్ర, కట్టా రమేష్, శ్రీనివాసరావు, లక్ష్మయ్య, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు షేక్ అబ్దుల్లా,కందుకూరు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మండూరి రమణయ్య, నాగులపాటి శ్రీనివాసరావు ఉన్నారు.

రజక వృత్తిదారులకు పెన్షన్ ఇవ్వాలి

ప్రజాశక్తి నెల్లూరు : 50 ఏళ్లు దాటిన ప్రతి రజకునికి ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేయాలని,రజక వత్తి చేస్తున్న వాళ్లందరికీ 250 యూనిట్లు ఉచిత విద్యు త్ ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మన్నూరు భాస్కరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆంధ్రప్రదేశ్ వత్తిదారుల సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గురువారం ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. నేరెళ్ల శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశంలో మన్నూరు భాస్కరయ్య పాల్గొని మాట్లా డారు. వృత్తిదారుల సమస్యలపై చర్చించారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రేకులకుంట అంకయ్య, కొంపర్లపాటి కామయ్య రిటైర్డ్ ఎంఈఓ, పాతపాటి రాధాకష్ణ, పొదిలి మదన్, సంఘం జిల్లా నాయకులు వందేటి సురేంద్ర, బొప్పరాజు వెంకటేశ్వర్లు, బ్రహ్మదేవి వేదవతమ్మ,ఎల్ఐసి వెంకటేశ్వర్లు, రమణయ్య,కొండయ్య,కటికాల వెంకటేశ్వర్లు, చేతి వత్తిదారుల సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్,దేవరకొండ వెంకటేశ్వర్లు,శ్రీనివాసులు పాల్గొని ప్రసంగించారు ఈ 20 24 వార్షిక క్యాలెండర్‌ను ఆవిష్కరించారు.

క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

తోటపల్లిగూడూరు : దేశంలో సంక్షేమ పరిపాలనకు ఆద్యుడు నందమూరి తారకరామారావు అని మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని నరుకూరు, సౌత్ ఆములూరు గ్రామాల్లో గురువారం ఎన్‌టిఆర్ 28వ వర్ధంతి వేడుకలు జరిగాయి. టిడిపి అధ్యక్షులు సన్నారెడ్డి సురేష్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎన్‌టిఆర్ సేవలను కొనియాడారు. టిడిపి రాష్ట్ర కార్యదర్శి బొమ్మి సురేంద్ర, రైతు నేత రాధాకష్ణమనాయుడు, ప్రధాన కార్యదర్శి ముత్యాల శ్రీనివాసులు, తిరుపతి పార్లమెంటరీ కమిటీ కార్యదర్శి కోణతం రఘుబాబు ఉన్నారు.

పెద్దపవనిలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న టిడిపి నేతలు

ఉలవపాడు : మండల పరిధిలో అన్ని గ్రామాల్లో స్వర్గీయ నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి వేడుకలు టిడిపి ఆధ్వర్యంలో గురువారం జరుపుకున్నారు. ఉలవపాడు, కరేడు, చాగొల్లు, తదితర గ్రామాల్లో కందుకూరు నియోజకవర్గం టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరావు పాల్గొని ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

కందుకూరు : నందమూరి తారక రామారావు 28వ వర్ధంతిని కందుకూరు నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం నిర్వహిం చారు. ఎన్టీఆర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. కందుకూరులో అన్నదానం, రక్తదాన శిబిరాలు నిర్వహించారు. పలుచోట్ల అన్నదాన కార్యక్రమాలు జరిగాయి. కందుకూరులోని వెంగమాంబ ఫంక్షన్ హాల్ లో జరిగిన వర్ధంతికి ఎన్టీఆర్ అభిమానులు, టిడిపి కార్యకర్తలు, నాయకులు బారిగా తరలివచ్చారు. ముందుగా పామూరు

ఎన్‌టిఆర్‌కు ఘన నివాళి

బస్టాండ్ వద్ద ఎన్టీఆర్ విగ్రహానికి నియోజకవర్గ పార్టీ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు , మాజీ ఎమ్మెల్యే, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ దివి శివరాం , ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్ తదితరులు పూలమాలవేసి నివాళు లర్పించారు. అక్కడి నుంచి వెంగమాంబ ఫంక్షన్ హాల్ వరకు వేలాది మందితో ర్యాలీగా చేరుకున్నారు. అక్కడే ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడారు. ఎంఎల్‌సి కంచర్ల శ్రీకాంత్ నియోజకవర్గ పరిశీలకు రాలు కుసుమకుమారి, పార్టీ నాయకురాలు ఉన్నం నళినీ దేవి తదితరులు ప్రసంగించారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా వెంగమాంబ ఫంక్షన్ హాల్ లో లెజెండరీ బ్లడ్ డొనేషన్ డ్రైవ్ నిర్వహించారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, నియోజకవర్గ పార్టీ ఆరోగ్య విభాగం సహకారంతో ఏర్పాటుచేసిన కార్యక్రమాన్ని డాక్టర్ దివి శివరాం ప్రారంభించారు. వర్ధంతి కార్యక్రమాల్లో కందుకూరు పట్టణ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, మండల పార్టీల అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు, జనిగర్ల నాగరాజు, నార్నే రోశయ్య, మాదాల లక్ష్మీనరసింహం, వేముల గోపాలరావు, పార్టీ సీనియర్ నాయకులు కంద్రా మాల్యాద్రి, పిడికిటి వెంకటేశ్వర్లు ఉన్నారు.

పొదలకూరు : టిడిపి కార్యాలయంలో పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ విగ్రహానికి టిడిపి మండల అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు, బొద్దులూరి మల్లిఖార్జున్ నాయుడు, కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, అక్కెం సుధాకర్ రెడ్డి, పార్టీ శ్రేణులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. తలచీరు మస్తాన్ బాబు, మల్లిఖార్జున్ నాయుడు మీడియాతో మాట్లాడారు. కోవూరు వెంకటేశ్వర్లు నాయుడు, అడపాల సుధాకర్ రెడ్డి, పులిపాటి వెంకటరత్నం నాయు డు, హనుమారెడ్డి, కలిచేటి ప్రభాకర్ రెడ్డి ఉన్నారు.

వలేటివారిపాలెం : మండలం వ్యాప్తంగా గురువారం ఎన్‌టిఆర్ వర్ధంతి కార్యక్రమాలు జరిగాయి. న్టీఆర్ విగ్రహాలకు, చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో ఇంటూరి రాజేష్ పాల్గొన్నారు.

నెల్లూరు అర్బన్ : నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 2వ డివిజన్, గుడిపల్లిపాడు సెంటర్లో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళి అర్పించారు. మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఎంఎల్ఎ కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

లింగసముద్రం : నందమూరి తారక రామారావు 28వ వర్ధతిని టిడిపి మండల అధ్యక్షులు వేముల గోపాలరావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం మండల టిడిపి కార్యలయంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాల వేసి గోపాలరావు నివాలర్పించారు. పెదపవనిలో మాజీ ఎంపిపి గూడూరి కల్పన ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. మండల టిడిపి అధ్యక్షులు పాల్గొన్నారు. చినపవనిలో టిడిపి మండల ప్రధాన కార్యదర్శి పూరిమిట్ల మాల్యాద్రి ఆధ్వర్యంలో వర్ధతి కార్యక్రమం నిర్వహించారు. పెదపవని టిడిపి అధ్యక్షులు గొర్రెపాటి సాంబయ్య,టిడిపి నాయకులు గాలంకి ప్రసాద్, అర్ధాకులు చినసత్యం,నారిబోయిన నారాయణ పాల్గొన్నారు.

గుడ్లూరు : గుడ్లూరు లోని ఎన్టీఆర్ ట్రస్టు భవనం దగ్గం ఆయన చిత్రపటానికి ఇంటూరి నాగేశ్వరరావు పూలమాలలు వేసి నివాళి అర్పించారు.

పార్కు అభివృద్ధి పనులు

నెల్లూరు అర్బన్ : కొన్ని సంవత్సరాలుగా ప్రారంభోత్సవానికి నోచుకోక, ప్రజలకు ఉపయోగపడకుండా పెండింగ్ లో ఉన్న నుడా పార్కును ఉపయోగములోకి తీసుకొచ్చేందుకు ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి ప్రత్యేక దృష్టిసారించారని విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన మేయర్ పొట్లూరు స్రవంతి జయవర్ధన్‌తో కలిసి నుడా పార్కులో జరుగుతున్న పనులను పరిశీలించారు. వారి వెంట కార్పొరేటర్లు ఉన్నారు.

'పొన్నవోలు' తీరు సరికాదు : అజీజ్

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ : అడిషనల్ ఎజిగా ఉన్న పొన్నవోలు సుధాకర్ రెడ్డి ప్రజాధనాన్ని జీతంగా తీసుకుంటూ ప్రతిపక్ష నేతను దొరికిన దొంగ అని మాట్లాడటం అధికార దుర్వినియోగం అబద్ధాలకు పరాకాష్టగా ఉందని, ఆయన వ్యాఖ్యలు సరికాదని నెల్లూరు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్ ఆక్షేపించారు. ఈ మేరకు గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు.

బహుమతులు ప్రదానం

ప్రజాశక్తి-మర్రిపాడు: గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్ర లాంటి ప్రతిష్ఠాత్మక క్రీడా సంబరాన్ని నిర్వహిస్తున్నారని, అదే విధంగా గ్రామాలలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు స్థానికంగా ఉండే యువత క్రీడాపోటీలను నిర్వహించి వారిలోని ప్రతిభను వెలికితీయాలని ఎంఎల్ఏ మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన మండలంలోని బ్రాహ్మణపల్లి, బూదవాడ గ్రామాలలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు ఉదయగిరి నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డితో కలసి బహుమతులు ప్రదానోత్సవం చేశారు. తొలుత బ్రాహ్మణపల్లిలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన క్రీడాపోటీల్లో విజేతలకు, బూదవాడ గ్రామంలో కీర్తిశేషులు మేకపాటి గౌతమ్ రెడ్డి స్మారకార్థం నిర్వహిస్తున్న ఎంజిఆర్ క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. అంతకు ముందుగా టోర్నమెంట్ నిర్వాహకులు ఏర్పాటు చేసిన మేకపాటి గౌతమ్ రెడ్డి చిత్రపటానికి వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, క్రీడాకారులతో కలసి ఆయన నివాళులర్పించారు. అనంతరం జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లోని యువత ఒక కమిటీగా ఏర్పడి ప్రతి నెల ఒక క్రికెట్ మ్యాచ్ నిర్వహించేలా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. ..కార్యక్రమంలో వైసిపి మాజీ కన్వీనర్ శ్రీనివాసులు నాయుడు, మండల జెసిఎస్ కన్వీనర్ సిద్ధం రెడ్డి మోహన్ రెడ్డి, జిల్లా యువజన విభాగం సెక్రటరీ ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న ఎంఎల్ఏ

శ్మశాన ఆక్రమణదారునిపై చర్యలు

ప్రజాశక్తి-కావలి: కావలి సుచేతా నగర్‌లో శ్మశానాన్ని ఆక్రమించిన యలమందయ్య పై చర్యలు తీసుకుని, శ్మశానంలోని ఆక్రమణలు తొలగించాలని కావలి ఎం ఎల్ ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్‌రెడ్డి కావలి ఆర్ డిఒను ఆదేశించారు. గురువారం ఆయన కావలి పట్టణ పాలిమేరలోని సుచేతా నగర్ ను సందర్శించారు. ఎమ్మెల్యే రామిరెడ్డి వెంటనే స్పందించి, కావలి ఆర్డిఒ శీనా నాయక్‌కి ఫోన్ చేసి తక్షణం ఆ సమస్యను పరిష్కరించాలని ఆదేశించారు.

అంగన్‌వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు

ప్రజాశక్తి-కావలిరూరల్: 20వ తేదీ అంగన్‌వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారి ఎస్ సౌజన్య తెలిపారు. ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వుల మేరకు కలెక్టర్ హరి నారాయణన్ మార్గదర్శకాల ప్రకారం స్త్రీ శిశు సంక్షేమ అభివృద్ధి శాఖ కావలి ఐసిడిఎస్ కార్యాలయం పరిధిలో ఖాళీగా ఉన్న 2 అంగన్‌వాడీ కార్యకర్త, మినీ అంగన్‌వాడీ కార్యకర్త, 5 అంగన్‌వాడీ సహాయకురాల పోస్టులకు దరఖాస్తు చేసుకున్న మహిళ అభ్యర్థులు ఈనెల 20వ తేదీ ఉదయం 10 గంటలకు కావలి ఆర్‌డిఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నట్లు కావలి ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి ఎస్ సౌజన్య, అడిషనల్ సిడిపిఓ టి.శారద తెలిపారు. దరఖాస్తు చేసుకున్న వారందరూ వారి వారి ఒరిజినల్ సర్టిఫికెట్లు, ఒక జత జెరాక్స్ సర్టిఫికెట్లు తీసుకొని ఇంటర్వ్యూకి హాజరు కావలసినదిగా కోరారు.

ఈ-క్రాప్ పంట నమోదు పూర్తి చేయాలి

ప్రజాశక్తి-కావలిరూరల్: కావలి నియోజకవర్గం లోని నాలుగు మండలాల పరిధిలోని ఏఓలకి గ్రామ వ్యవసాయ సహాయకులకు గురువారం కావలి వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏడిఏ నాగరాజు ఆధ్వర్యంలో రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా వ్యవసాయ అధికారి పి సత్యవాణి, ఏ డి ఏ నరసింహ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డివిజన్ పరిధిలోని వివిధ ముఖ్య సూచనలతో పాటు ఈక్రాప్ నమోదు ప్రక్రియ ఎరువుల నిల్వలు, సరఫరా తదితర అంశాలపై రివ్యూ మీటింగ్ నిర్వహించడం జరిగింది.కార్యక్రమంలో ఏఓలు మంజుల, ఎ.లలిత, ఎస్ విజయలక్ష్మి, ఎస్కె అబ్దుల్ రహీంతో పాటు డివిజన్ పరిధిలోని వీఏఏలు పాల్గొన్నారు.

మత్స్యకారులకు అండగా ప్రభుత్వం

ప్రజాశక్తి-బిట్రగుంట: .తీర ప్రాంత మత్స్యకారులకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఎప్పుడు అండగా ఉంటుందని రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావు పేర్కొన్నారు. బోగోలు మండలం, తాటి చెట్ల పాలెంలో సీసీ రోడ్లు, వాటర్ ప్లాంట్ కు ప్రహరీ గోడకు శంకుస్థాపన కార్యక్రమాన్ని రాజ్యసభ సభ్యుడు బీద మస్తాన్ రావు, కావలి శాసనసభ్యుడు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి నిర్వహించారు. మత్స్యకార సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాటి చెట్ల పాలెంలో మత్స్యకారులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. గ్రామంలో మత్స్యకారులు అడిగిన పాఠశాల, విద్యుత్, రోడ్ల, రచ్చబండల పనులను వెంటనే మొదలుపెడతామన్నారు. సమస్యలను త్వరితగతనం పూర్తయ్యాలా సంబంధిత అధికారులతో మాట్లాడి పూర్తి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ మద్దిబోయిన వీర రఘు, తహశీల్దార్ హేమంత్, ఎంపీడీఓ వెంకట సుబ్బారావు, సర్పంచ్ గిరి, పెంచలయ్య, బీద రమేష్, మేకల శ్రీను, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధి ప్రణాళిక పై అవగాహన

ప్రజాశక్తి-ఉదయగిరి: గ్రామపంచాయతీ అభివద్ధి ప్రణాళికపై పంచాయతీ కార్యదర్శులతో రెండవ రోజు సమీక్ష సమావేశంను ఇఒపిఆర్‌డి మల్లికార్జున నిర్వహించారు. గురువారం స్థానిక స్త్రీ శక్తి భవనంలో 17 పంచాయతీల కార్యదర్శులకు గ్రామపంచాయతీ అభివద్ధి ప్రణాళిక పై 2024-2025 సంవత్సరాల ప్రణాళికలను తయారుచేసి గ్రామ సభలో చర్చించడం, పలు అంశాలపై అవగాహన కల్పించారు. శుక్రవారం మండలంలోని వార్డు నెంబర్లకు శిక్షణ ఉంటుందన్నారు. అందుకు ప్రతి వార్డు సభ్యులు నేడు జరిగే సమావేశంకు సకాలంలో హాజరు కావాలన్నారు. కార్యక్రమంలో కార్యదర్శులు నరసయ్య, అమర్నాథ్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కరిముల్లా నాగూర్‌బీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జనసేన నాయకులతో భేటి

ప్రజాశక్తి-కావలి: కావలిలో గురువారం నియోజకవర్గ ప్రధాన కార్యాలయంలో మండల నాయకులతో పాటు గుడిపల్లి వెంకయ్య నియోజకవర్గ ఇన్‌ఛార్జి అళహరి సుధాకర్,తో మీటింగ్ జరిపారు. ఈ సందర్భంగా అళహరి సుధాకర్ వారికి దిశానిర్దేశం చేస్తూ, కావలి మండలంలో రాబోయే రోజుల్లో పార్టీ పరంగా తీసుకోవాల్సిన కార్యాచరణతో దిశా నిర్దేశంచేశారు. కార్యక్రమంలో వై.మల్లికార్జున, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

కులగణన సర్వేకు సహకరించాలి

ప్రజాశక్తి-ఉదయగిరి: మండలంలో జరుగు కులగణన సర్వేను సచివాలయ సిబ్బంది వాలంటీర్ల ద్వారా 19 నుంచి జరుగుతున్నాయని జరిగే సర్వేకు మండల ప్రజలు సహరిచాలని ఎంపీడీఓ ఈశ్వరమ్మ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు.మండల పరిధిలోని అన్ని సచివాలయాలలో ఈ సర్వే ప్రారంభం అవుతుందని తెలిపారు.కార్యక్రమంలో మండల అధికారులు, ప్రతి సచివాలయ పరిధిలో 200 ఇళ్లను పరిశీలించి ధ్రువీకరణ చేస్తారని తెలిపారు.

.అంగన్‌వాడీ ఇంటర్వ్యూలు వాయిదా

ప్రజాశక్తి-ఉదయగిరి: కొన్ని అనివార్య కారణాలు వలన శుక్రవారం ఆత్మకూరు ఆర్‌డిఒ కార్యాలయంలో జరగాల్సిన ఇంటర్వ్యూలు వాయిదా పడ్డాయని సిడిపిఓ లావణ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయగిరి, సీతారాంపురం మండలాలకు చెందిన వారు ఈ విషయాన్ని గమనించాలని కోరారు.

ఘనంగా జన్మదిన వేడుకలు

ప్రజాశక్తి-కావలి: కావలి పట్టణం క్రిస్టియన్ పేట రవికాంత్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వైద్య నిపుణులు డాక్టర్ చీరెళ్ల రవికాంత్ - డాక్టర్ హరితదంపతుల కుమార్తె చిన్నారి వెంకట సాయి తనన్య మూడవ పుట్టినరోజును సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో గురువారం సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లల మధ్య ఘనంగా నిర్వహించారు. సంస్థ సంరక్షణలో ఉన్న పిల్లలందరికీ నోట్ బుక్స్, స్టేషనరీ అందజేయడంతో పాటు అల్పాహార విందు ఏర్పాటు చేశారు.కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పసుపులేటి సుధాకర్ సతీమణి సుగుణమ్మ పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి-కొడవలూరు: కీర్తిశేషులు నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి కొడవలూరు నార్తు రాజుపాలెం పీఎస్ఆర్ కళ్యాణమండపంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలంరెడ్డి దినేష్ రెడ్డి పేదలకు భోజనాలు పెట్టి దుప్పట్లు పంపిణీ చేస్తూ మాట్లాడారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కోటంరెడ్డి అమరేంద్ర రెడ్డి, చక్కా మదన్ విజయ కుమార్ రెడ్డి, నాపా వెంకటేశ్వర్లు, వెంకయ్య, పోలం రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కొనసాగుతున్న అంగన్‌వాడీల నిరవధిక సమ్మె

ఇదుకూరుపేటలో

కోవూరులో

కావలిరూరల్‌లో

ఉదయగిరిలో

ఆత్మకూరులో ర్యాలీ

వరికుంటపాడులో

ప్రజాశక్తి-కోవూరు: అంగన్వాడీల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు నాయకులు గండవరపు శేషయ్య డిమాండ్ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా 38 రోజుల నుంచి అంగన్వాడీలు సమ్మె చేస్తున్నారన్నారు. అయినా ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం సిగ్గు చేటన్నారు. సమ్మెకు మద్దతుగా సిఐటియు నాయకులు సుబ్బారావు, అప్రోజ్, రమేష్, చాన్‌బాషా, నాగరాజు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వరికుంటపాడు: అంగన్వాడీ కార్యకర్తలు చేస్తోన్న సమ్మెకు మాజీ శాసన సభ్యులు బొల్లినేని వెంకట రామారావు మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ రాష్ట్రంలోరాక్షస పాలన వచ్చిన తర్వాత ఏ వర్గానికి కూడా న్యాయం జరగడం లేద న్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని అంగన్వాడీల న్యాయమైన డిమాండ్లను చంద్రబాబు నాయుడు ఖచ్చితంగా పరిష్కరిస్తారన్నారు. ఆయన వెంట మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: వైసిపి ప్రభుత్వం అంగన్వాడీలను చిన్న చూపు చూస్తుందని కోవూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం 38వ రోజు సమ్మెలో భాగంగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ ఆధ్వర్యంలో అంగన్వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన షోకాజ్ నోటీసులకు నిరసన తెలుపుతూ మండలంలోని కొత్తూరు సాయి బాబా మందిరం నుండి ఐసిడిఎస్ కార్యాలయం వరకు అంగన్‌వాడీ కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. అంగన్వాడీ కార్యకర్తలకు సంఘీభావం తెలిపేందుకు పోలంరెడ్డి దినేష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అంగన్వాడీలకు ఇచ్చిన నోటీసులకు సమాధానం చెబుతూ సిడిపిఒ కార్యాలయంలో సమాధాన పత్రాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా సిఐటియు అధ్యక్షులు టివివి ప్రసాద్, జిల్లా ఆటో యూనియన్ అధ్యక్షులు మారు బోయిన రాజ, సిపిఎం మండల కార్యదర్శి మైపాటి కోటేశ్వరరావు, టిడిపి మండల అధ్యక్షులు రావెళ్ల వీరేంద్ర చౌదరి, వెన్ను వేణు, వెంకయ్య, రవీంద్ర, అంగన్వాడీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్: గత 38 రోజులుగా అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె కొనసాగిస్తున్నారు. అనేకమార్లు యూనియన్లతో చర్చలు జరిపి విఫలమయ్యారు. అంగన్వాడీలు తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కరించే ంతవరకు తమ సమ్మె కొనసాగిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీలు తమ విధులకు హాజరు కాకపోతే ఎస్మా చట్టాన్ని ప్రయోగిస్తామని అల్టిమేట్ జారీ చేశారు. అయినా కూడా ఎస్మా చట్టం ఎలా ప్రయోగిస్తారో చూస్తా మని అంగన్వాడీ కార్యకర్తలు భయపడకుండా బెదరకుండా సమ్మె కొనసాగించడం జరిగింది. అంగన్వాడీ కార్యకర్తలకు షో కాజు నోటీసులు ప్రభుత్వం జారీ చేయడంతో గురువారం పట్టణంలోని అంగన్వాడీ కార్యకర్తలు నెల్లూరు పాలెం నుండి ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యా లయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సోకాజు నోటీసుకు సమాధానంగా మీ నోటీసులోని 11వ పాయింట్ ప్రకారం మా యూనియన్ ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ (సిఐటియు) ద్వారా సెండ్ నోటీసు ఇచ్చి సమ్మెలో పాల్గొన్నారు. సట్టా ప్రకారం నేను సమ్మెలో పాల్గొన్నాను. కార్యక్రమంలో పి రాధమ్మ, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంటా లక్ష్మీపతి, సిఐటియు గౌరవ అధ్యక్షులు డేవిడ్ రాజు , సిఐటియు మండల అధ్యక్షులు ఆత్మకూరు నాగయ్య, రమణమ్మ , కామేశ్వరి, జమీల, విజయలక్ష్మి, విజయమ్మ, మస్తానమ్మ, పద్మావతి, శ్రీదేవి, భాగ్యలక్ష్మి భారతి, ఎఎస్ పేట, ఆత్మకూరు, చేజర్ల, సంగం మండలాల అంగన్‌వాడీ కార్యకర్తలు,హెల్పర్లు పాల్గొన్నారు .

ప్రజాశక్తి-ఉదయగిరి: న్యాయమైన పరిష్కారంకు అంగన్‌వాడీలు చేపట్టే సమ్మెలో జగన్ ప్రభుత్వం మొండి అయితే సమస్యలు పరిష్కారంలో అంగన్వాడీలు జగమొండి సిఐటియు అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ వెల్ఫర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుజాత, రెహనా బేగం విమర్శించారు. గురువారం స్థానిక సిడిపిఒ కార్యాలయం ఎదుట అంగన్వాడీలు చేపడుతున్న సమ్మెలో వారు పాల్గొని మాట్లాడారు.ప్రభుత్వం ఇచ్చిన షోకాస్ నోటీసులకు జవాబు ఇవ్వడానికి రావడం జరిగిందన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కాకు వెంకటయ్య, ఐద్వా జిల్లా కార్యదర్శి షేక్ మస్తాన్‌బీ, ఆత్మకూరు జిల్లా ప్రాజెక్ట్ లీడర్ పి.రాధమ్మ, షేక్ రజియా బేగం, ప్రమీల రమాదేవి, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలిరూరల్: అంగన్వాడీల డిమాండ్లు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె 38వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా కావలి పట్టణంలో ఎంపీడీఓ కార్యాలయం నుంచి అంగన్‌వాడీలు ప్రదర్శనగా బయలుదేరి ఉదయగిరి సెంటర్, గాంధీ బొమ్మ, ఆర్టీసీ బస్టాండ్ మీదుగా ఆర్డీఓ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం అంగన్‌వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన ఎస్మా నోటీసులకు సమాధానం ఇచ్చేందుకు ముసునూరులోని ఐసిడిఎస్ కార్యాలయానికి వెళ్లి అక్కడ అంగనవాడీ టీచర్లు, హెల్పర్లు సమాధానం నోటీసులను అందించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య మాట్లాడారు.కార్యక్రమంలో సిఐటియు నాయకులు వై.కష్ణమోహన్, జి.మధుసూదన్ రావు, రైతు సంఘం నాయకులు రావి మాల్యాద్రి, యుటిఎఫ్ నాయకులు బి. శ్రీదేవి రఘురామమ్మ, విజయలత, సుభాషిణి, వజ్రమ్మ, కళావతి, టి.అరుణ,వై భారతి,పెంచలమ్మ, పి సౌజన్య పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పలుచోట్ల ఎన్‌టిఆర్‌కు ఘన నివాళులు

ప్రజాశక్తి-మర్రిపాడు: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా తిక్కవరంలో ఆయన విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు జనార్ధన్ మాట్లాడారు.కార్యక్రమంలో నాయకులు గంగినేని శ్రీనివాసులునాయుడు, పుల్లయ్య, సురేష్, సుబ్బారాయుడు, వెంకటేశ్వర్లు, వెంకట్ చౌదరి పాల్గొన్నారు.

ప్రజాశక్తి-అనంతసాగరం: మండల కేంద్రంలో టీడీపీ మండల అధ్యక్షులు సద్దా రవీంద్రా రెడ్డి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు మునగపాటి సుబ్బరాజు, వెంకటేశ్వర్ల నాయుడు, రాజయ్య, పెద్దసూరారెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఇందుకూరుపేట: బీసీల ద్రోహి జగన్మోహన్ రెడ్డి అని కోవూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ పోలంరెడ్డి దినేష్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని ఇందుకూరుపేటలో ఎన్టీఆర్ 28వ వర్ధంతి సందర్భంగా ఏర్పాటుచేసిన జయహో బిసి కార్యక్రమంలో ఆయన ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, అన్నదాన కార్యక్రమంలో చేపట్టారు. పొన్నెబోయిన చెంచు కిషోర్ బాబు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయహో బీసీ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.కార్యక్రమంలో రావెళ్ల వీరేంద్ర చౌదరి, చెంచు కిషోర్ బాబు, చెముకుల కృష్ణ చైతన్య, ఎస్‌కే ఇంతియాజ్, మునగాల రంగారావు, గంపల అనిల్ కుమార్, జనార్ధన్ గౌడ్, గుండాల కృష్ణారెడ్డి, ఈదురు చెన్నయ్య,సింధూర కృష్ణ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సంగం: మండల కేంద్రంలోని చెక్ పోస్ట్ సెంటర్ సమీపంలోని ఎన్టీఆర్ జంక్షన్ లో కీర్తిశేషులు మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలను టిడిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకవర్గం టిడిపి మహిళా అధ్యక్షురాలు మంజుల నాయుడు, టిడిపి మాజీ జిల్లా కార్యదర్శి బాణా శ్రీనివాసులు రెడ్డి, కోటు కరుణాకర్ రెడ్డి, షేక్ బాబు, కాకు వెంకటేశ్వర్లు యాదవ్, శేషయ్య, విజయ కష్ణారెడ్డి, గణేష్ నాయుడు, ఖాదర్ బాషా, శ్రీనివాసులు, కష్ణయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి

కీర్తిశేషులు నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి కార్యక్రమం గురువారం కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కావలి పట్టణ టిడిపి శ్రేణుల సమక్షంలో కావలి పట్టణ ట్రంక్ రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఘనంగా నిర్వహించారు. సుబ్బానాయుడు మాట్లాడారు.కార్యక్రమంలో మొగిలి కల్లయ్య, మంచాల ప్రసాద్, చిలకపాటి శ్రీనివాసులు, బూచి రవి యాదవ్, పొట్లూరు శ్రీనివాసులు, ఆత్మకూరి నాగరాజు, బొట్లగుంట శ్రీహరి నాయుడు పాల్గొన్నారు.

కావలిలో ర్యాలీ చేస్తున్న దృశ్యం

ప్రజాశక్తి-వరికుంటపాడు: మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు వర్ధంతి కార్యక్రమాన్ని ఉదయగిరి నియోజకవర్గం మాజీ శాసన సభ్యులు బొల్లినేని వెంకట రామారావు ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత వరికుంటపాడు మండలం జడదేవి గ్రామంలో ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి బొల్లినేని వెంకట రామారావు పూలమాల వేసి నివాళులు అర్పించారు. మోటారు వాహనాల ర్యాలీలో పాల్గొన్నారు. ఏర్పాటు చేసిన నూతన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొని ఆయన మాట్లాడారు.కార్యక్రమంలో చెంచల బాబు యాదవ్,మన్నెటి వెంకటరెడ్డి, మధుసూదన్, చంద్ర వెంకయ్య, చంద్ర ఉమామహేశ్వరరావు, లక్ష్మీనారాయణ, మానం కొండలరావు, శ్రీకాంత్ యాదవ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

వరికుంటపాడులో

ప్రజాశక్తి-కొండాపురం: మాజీ ముఖ్యమంత్రి నందమూరి ఎన్టీరామారావు 28 వర్ధంతి వేడుకలు మండలంలో టిడిపి శ్రేణులు ఘనంగా నిర్వహించారు. సాయి పేట పంచాయతీ ఇసుక పాలెం గ్రామంలో దామా శివ బాబు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు..కార్యక్రమంలో మారినేని ఓంకారం, గంట నరసింహులు, దామ మహేశ్వరరావు, చెరుకూరి వెంకటాద్రి, బట్లకుంట హరిబాబు, ఏరా కృష్ణయ్య, ఫోలినేనిచంద్ర బాబు నాయుడు, పోలినేని రమేష్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఎఎస్‌పేట: మండల టిడిపి కన్వీనర్ అబ్బూరు రమేష్ నాయుడు ఆధ్వర్యంలో బస్టాండ్ సెంటర్లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా అబ్బూరి రమేష్ నాయుడు మాట్లాడారు.కార్యక్రమంలో నంది వివేకానంద రెడ్డి, కంచర్ల శ్రీహరి నాయుడు, డాక్టర్ షేక్ ఖాజామియా, వాకిచర్ల వీర ప్రతాప్, అభిమానులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట: .తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి ఎన్టి రామారావు 28వ వర్ధంతి సందర్భంగా బోగోలు మండలం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టిడిపి మండల కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చిప్రటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. మండల తెలుగుదేశం పార్టీ కన్వీనర్ మాలేపాటి నాగేశ్వరరావు మాట్లాడారు.కార్యక్రమంలో కోడూరు వెంకటేశ్వర్ రెడ్డి, ఎల్ సుదీర్ బాబు, రఘురామ నాయుడు, ఎర్రం వెంకటేశ్వర్ రెడ్డి,కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కోవూరు :కీర్తిశేషులు నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా కోవూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి తదనంతరం కోవూరు మండలం గంగవరం గ్రామంలో భుదవరపు శివకుమార్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించియాకె, గూటురు శ్రీధర్ నాయుడుతో కలసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధానకార్యదర్శి చేజర్ల వెంకటేశ్వరరెడ్డి మాట్లాడారు.కార్యక్రమంలో తొవ్వర జ్యోతి కుమార్, పంతంగి రామారావు, జొన్నాదుల రవికుమార్, వెలగపూడి శ్రీనివాసులు, కలికి సత్యనారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలిరూరల్ :మండల పరిధిలోని తుమ్మలపెంట గ్రామంలో గురువారం నందమూరి తారక రామారావు 28వ వర్ధంతి సందర్భంగా కావలి రూరల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు ఆవుల రామకష్ణ, ఉప్పల వెంకట్రావు, ఆధ్వర్యంలో ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాలేపాటి సుబ్బానాయుడు హాజరై రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.కార్యక్రమంలో పోసూరి వెంకటేశ్వర్లు, బొట్లగుంట శ్రీహరి నాయుడు, వాయిల శ్రీనివాసులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నిందితుడిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-కావలి

ఈ నెల 16వతేదీన జులాయిగా తిరిగే కాబ్ డ్రైవర్ హనుమంతు కొడవలి,కత్తితో దాడిచేసి హత్యాయత్నం చేశాడు. కావలి ఉమెన్ ఫోర్స్ సభ్యులు సి. శారద , ప్రభావతి , నాగమణి, యశోదతదితరులు బాధితురాలి పై తగిలిన ప్రాణాపాయ గాయాలను చూసి నివ్వెరపోయారు. ఆమెను పరామర్శించారు.. డాక్టర్ రామస్వామితో మాట్లాడి పరిస్థితి తెలుసుకున్నారు.అదే సమయంలో కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ రెడ్డి కూడా శైలజను పరామర్శించటానికి అదే సమయంలోవచ్చారు. ఆమెను తీవ్రంగా గాయపరచి హత్యాయత్నం చేసిన హనుమంతరావు పై 307 హత్యాయత్నం సెక్షన్ ప్రకారం కేసు నమోదు చేయమని కావలి 1 టౌన్ సిఐతో ఫోన్లో మాట్లాడి ఆదేశాలిచ్చారు. బాధిత మహిళలపట్ల తమకున్న శ్రద్ధాసక్తులను ఆచరణలో చూపారని కావలి ఉమెన్ ఫోర్స్ ధన్యవాదాలు తెలిపింది. మహిళల్లో భద్రతాభావాన్ని పెంచాలని కావలి ఉమెన్ ఫోర్స్ కోరుతుందని కన్వీనర్ చాకలకొండ శారద డిమాండ్ చేశారు

ఒరిజినల్ డాక్యుమెంటు పోయినది

ప్రకాశం జిల్లా ఒంగోలు సబ్ డి” యిలాకా టంగుటూరు మండలం, టంగుటూరు గ్రామపంచాయతీ పరిధిలో చేరిన టంగుటూరు గ్రామ సర్వేనెంబర్ 1214రు తదుపరి సబ్ డివిజన్ కాబడిన సర్వేనెంబర్ 1214/1 రు లోని య 3.66 సెంట్లు లో ప్లాను దాఖలా ప్లాట్ నెంబర్: 57 రు స్థలమునకు హద్దులు. తూర్పు: ప్లాటు నెంబర్ 50 రు స్థలం. ఈ దిశ 30 అ”లు. దక్షిణం: ప్లాట్ నెంబర్: 55రు స్థలం. ఈ దిశ 48 అ”లు. పడమర: 20 అడుగులు వెడల్పు గల రోడ్డు. ఈ దిశ 48 అ”లు. ఉత్తరం:ప్లాట్ నెంబర్ 58 స్థలం రు. ఈ దిశ 48 అ”లు. ఈ హద్దులలోని విస్తీర్ణం 1440 చ”అ”లు, లేక 160 చ”గ”లు, లేక 20 గదులు లేక 134.4 చ”మీ”లు విస్తీర్ణంకు సంబంధించిన 3540/2010 నెంబర్ గల ఒరిజినల్ డాక్యుమెంటు కందుకూరులో ఆటోలో వస్తుండగా పోయినది. దొరికినవారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు
కేశవకుమారి నల్లపు, తండ్రి **పోతురాజు**
శ్రీ నగర్ కాలనీ, కందుకూరు.
సెల్: **9505762992**

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore

O.S.No. 455 / 2021

UCO Bank, Brindavanam Branch, Nellore City, Represented by its **Branch Manager** - Plaintiff
Vs
Pamulapati Sai Prasanna - Defendant

Notice

To,
Pamulapati Sai Prasanna,
W/o **Malyadri,** residing at Flat No.3996, Block No.E, YSR Nagar, Kothur, Nellore Bit-1, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే24-01-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore

O.S.No. 671 / 2021

Union Bank of India, Muthukur Branch, Muthukur Mandal, SPSR Nellore District, Represented by its **Branch Manager** - Plaintiff
Vs
Kalisetty Karthik - Defendant

Notice

To,
Kalisetty Karthik
S/o **Sudhakar Babu,** residing at Gopalapuram, Muthukur Mandal, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే23-01-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**

జూనియర్ సివిల్ జడ్జికు సత్కారం

ప్రజాశక్తి-కావలి: కావలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆర్.వరలక్ష్మి కావలి న్యాయస్థానం నుంచి నరసాపురం కోర్టుకు బదిలీపై వెళ్ళున్న సందర్భంగా లోక్ అదాలత్ సభ్యులు ఎం. మాలకొండా రెడ్డి వారి ఛాంబర్ లో కలిసి, ప్రశంసలతో సత్కరించారు.ఆయన మాట్లాడుతూ కావలి ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వరలక్ష్మిని కలిసి పుష్ప గుచ్ఛంతో వారి సేవలను ప్రశంసించారు. ముఖ్యంగా కావలిలో న్యాయమూర్తిగా తక్కువ కాలంలో పనిచేసినప్పటికీ కక్షిదారులకు న్యాయ సేవలు అందించి ప్రశంసలందుకున్నారని తెలిపారు.

పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

మహారాజశ్రీ కందుకూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

I.A.No. 19 / 2021
O.S.No. 4 / 2021

మందాడి సుశీల - వాది
Vs
షేక్.హసాన్ - ప్రతివాది

To,
D/R: **షేక్.హసాన్,** తండ్రి **షేక్.ఖాసిం,** ముస్లిం, ఎంప్లాయి, వయస్సు 58 సం॥లు, డోర్ నెం.10-3-15/2ఎ, అంకమ్మతల్లి పెట్రోల్ బంకు వెనుక, కోటారెడ్డి నగర్, కందుకూరు పట్టణం మరియు మండలం, ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా.

పైన తెలిపిన ఐ.ఎ.నెం.లో వాది మిమ్ములను ప్రతివాదులుగా దాఖలు చేయుచున్నారు. మీ హాజరు నిమిత్తమై పిటిషన్ **తే29-01-2024ది** న నేరుగా గానీ లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గానీ **తే29-01-2024**దిన కోర్టుకు హాజరై మీ వాదనలు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున కోర్టువారు తీర్మానించెదరని తెలియజేయడమైనది.

// కోర్టువారి ఉత్తర్వుల మేరకు//
బి.సులోచన
వాది తరపు న్యాయవాది, కందుకూరు.
ఫోన్ నెం. **8500854195, 7731071818**

సి.పి.సి. ఆర్డర్ 5 రూల్ 1 ప్రకారం నోటీసు
కందుకూరు సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

O.S.No. 117 / 2020

బూర్సు నరేష్ - వాది
Vs
బూర్సు అంకారావు, వగైరా - ప్రతివాదులు

To,
D5) **బూర్సు మాల కొండయ్య,** తండ్రి **అంకమ్మ,** Ex- Municipal Chairman of Kandukur Municipality, R/o పలుకూరు గ్రామం & పోస్ట్, కందుకూరు మండలం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

పై నెంబరు దావాలో వాది భాగపంపిణీ నిమిత్తం ప్రతివాదులపై దావా దాఖలు చేయగా అందులో మీరు 5వ ప్రతివాదివై ఉండగా అందులో మీ హాజరు నిమిత్తం పై కోర్టు వారు దావా సమన్లు పంపిననూ మీకు జారీ కానందున మీకు సదరు పై దావా సమను నిమిత్తం **తే24-01-2024దికి** **ఉదయం 10.30 నిముషములకు** నీవు స్వయంగా గానీ, నీ ప్లీడరు ద్వారా గానీ పై కోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల పై కేసు నీ పరోక్షంగా తీర్మానించగలరు.

//పై కోర్టువారి ఉత్తర్వుల మేరకు//
కె.వి. లక్ష్మీనారాయణ
వాది తరపు అడ్వకేటు, కందుకూరు.

కోవూరు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

O.S.No.21/2013

కనిసిరి చెన్నమ్మ - వాది
వర్సెస్
కనిసిరి నర్సమ్మ
వగైరాలు - ప్రతివాదులు

To,
D3. **మారెం పూడి నీలమ్మ,**
భర్త (లేట్) **కోటేశ్వరరావు,** జొన్నవాడ రోడ్డు, బుచ్చిరెడ్డిపాలెం.

D4. **మారెం పూడి బాలకోటయ్య,**
తండ్రి (లేట్) **కోటేశ్వరరావు,**
కనిసరి పాలెం గ్రామం, బుచ్చిరెడ్డిపాలెం మండలం.

D5. **మారెం పూడి జగదీష్,**
తండ్రి (లేట్) **కోటేశ్వరరావు,** జొన్నవాడ రోడ్డు, బుచ్చిరెడ్డిపాలెం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా.

అనువారికి పై దావాలో వాది మిమ్ములను పార్టీలుగా చేర్చి దావా దాఖలు చేసి ఉన్నందున మీకు నోటీసు నిమిత్తం వాయిదా **తే24.01.2024ది** న వేసి ఉన్నది. ఆ దినము **ఉదయం 10:30 కు** మీరు పైకోర్టులో హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల మిమ్మల్ని ఎక్స్ పార్టీగా తీర్మానించబడును.

వాయిదా : 24-01-2024

పి వెంకటేశ్వర్లు
వారి తరపు వకీలు, కోవూరు.

In the Court of the I Addl. Junior Civil Judge : Nellore

O.S.No. 269 / 2021

UCO Bank, Brindavanam Branch, Nellore City, Represented by its **Branch Manager** - Plaintiff
Vs
Kothakota Narayanamma - Defendant

Notice

To,
Kothakota Narayanamma,
W/o **Thirupathaiah,** residing at Flat No.3930, Block No.E, YSR Nagar, Kothur, Nellore Bit-1, SPSR Nellore District.

పై నెంబరున వాది మీ నుండి లోన్ బాకీ రాబట్టుకొనుటకు పై తెలిపిన కోర్టులో మీపై దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో మీకు నోటీసు నిమిత్తం **తే24-01-2024ది** కి వాయిదా వేసియున్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గంటలకు మీరు స్వయంగా గానీ లేదా వకీలు ద్వారా గానీ పై తెలిపిన కోర్టులో హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేని యెడల కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.

Sk. Yasdani, B.Com., L.L.B.,
వాది తరపు అడ్వకేట్, నెల్లూరు.
సెల్: **94403 90245**